# వీధిమానిసి నిర్యాణం

## "పతంజలి"

గుడిసె చుట్టూ జనం మూగారు. కొంతమంది లోపలికిపోయి వెంటనే బయటకు వచ్చేస్తున్నారు. గుడిసె బయటవున్న పోలీసు కానిస్టేబిలు నిలబడి "క్యూ" యేర్పాటుచేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఇంతలో ఒక వ్యక్తి కారులోంచి అక్కడకు వచ్చాడు. అతను ప్రచారంగల ఒక దిన పత్రిక రాయిటరు విలేఖరి ఆయన.

అప్పుడే గుడిసెలోనుండి బయటకు వచ్చినఒకఅసామీని ప్రశ్నించాడు "యేమి జర్గింది, అంతమంది చేరారు అక్కడ?" అని.

"మీ కింకా తెలియదా? వీధిమానిసిచని పోయాడు పాపం!"

యే మూల యే జరిగినా మరుక్షణంలో తనకు తెలుస్తుందే యింత ముఖ్యమైన సంఘటన తనకింతవరకూ ఎలా తెలియ లేదా అని తనలో తానే ఆశ్చర్యపోయాడు. విలేఖరి

వెంటనే ఆయన గుంపులో దూరబడ్డాడు కానిస్టేబిలు ఆయన్నిచూసి "కొంచెం దారివ్వండి కరస్పాండెంటుగారు వస్తున్నారు" అంటూ జనాన్ని అదిలించాడు.

వీధిమనిషిశవం చాపమీద పరుండ బెట్టివుంది. [illegible] చిన్న గుడిసె అది. సూర్యచంద్రులు తొంగి చూడటానికి వీలుగా అక్కడక్కడ తాటాకులు రాలిపోయాయి.

శవంమీద తెల్లటిదుప్పటి కప్పారు. తలదగ్గర చిన్నప్రమిదలో ఆముదందీపం వెలుగుతోంది. ఆ ముఖం చూస్తుంటే ఆ వీధిమానిసిని తనదేశ పర్యటనలో అనేకచోట్ల చూసినట్లు స్ఫురించింది. ఆ విలేఖరికి దుప్పటి కప్పినా అతని శరీరం పట్టి యెముకలగూడు అని తెలుస్తూనే వుంది.

కాని ముఖం కొట్టొచ్చినట్లు కళకళలాడుతూనే వుంది. యుగయుగాల నాగరికతను జీర్ణించుకున్న తేజస్సు యేదో అతని ముఖంలో ప్రస్ఫుటంగా కనబడుతుంది. దారిద్ర్యం రోగపీడ [illegible] నిరాదరణ యేవీ అతని ముఖంలో విరజిల్లుతోంది.

విలేఖరికి ఆశ్చర్యమైంది వీధిమానిసి ముఖంలోకి ప్రేక్షకులు యింకారాలేదేమా అని

ఇంతలో విలేఖరి మనస్సులో హఠాత్ పరిణామాన్ని దేశం యెలా తట్టుకోగలదా అని ఆలోచిస్తూ వీధిమానిసి శవానికి నమో వాకాలు అర్పించాడు.

ఇంతలో బయటజేరిన జనసమూహంలో హఠాత్తుగా కలకలం కలిగింది. జనం హడావిడిగా యిటూ అటూ నెట్టుకుంటున్నారు

"ప్రధాన మంత్రి! ప్రధానమంత్రి!" అని గుసగుసలు బయలుదేరాయి—

తక్షణమే యూనిఫారంలోవున్న కొద్దిపోలీసు ఆఫీసరు ముందుగా వచ్చారు తర్వాత కొద్దిక్షణాలకు ప్రధానమంత్రి వచ్చాడు ఆయనవెంట దేశరక్షణమంత్రి యితర కాబినెట్ మంత్రులు వున్నతోద్యోగులు వరుసగా వచ్చారు వారంతా ప్రయాణించివచ్చిన పెద్దపెద్దకార్లు కొన్ని ఫర్లాంగుల దూరం ఆక్రమించాయి.

ప్రధాన మంత్రి గంభీర వదనంతో లోపలికి ప్రవేశించాడు కొద్దిక్షణాలు శవం ముందు మౌనంగా నిలబడి శ్రద్ధాంజలి ఘటించి బయటకు వచ్చాడు.

ప్రజలంతా ప్రధాన మంత్రిని స్వర్గం నుండి దిగివచ్చిన దేవతలా కుతూహలంగా చూస్తున్నారు. ఆయన వదనం చాలా గంభీరంగా, విచారంగా వుంది. పొంగి పొర్లుతున్న దుఃఖాన్ని ఆపుకోడానికి ఆయన ఎంతో ప్రయత్నం చేస్తున్నట్లు చూసేవాళ్ళకు సులభంగా తెలుస్తోంది

గుడిసెనుండి కొన్ని గజాలు యివతలకు రాగానే ప్రధాన మంత్రి చటుక్కున ఆగిపోయాడు దాంతో పోలీసులు యితర మంత్రులు వుద్యోగులు ఎక్కడి వారక్కడ నిలబడిపోయారు.

అంతా నిశ్శబ్దం.

ప్రధానమంత్రి కంఠం సవరించుకొని "మహాప్రజలారా," అన్నాడు

తర్వాత ఆయనకి మాటలు పెగలేదు. ఆవేశం కంఠాన్ని నొక్కిపెట్టింది. చటుక్కున ఆయన కళ్ళనుండి అశ్రువులు జలజల రాలాయి.

అక్కడ చేరిన ప్రజలంతా విస్తుపోయారు. కొంతమంది తమ ప్రధాని సునిశిత హృదయానికి జోహారుగా కన్నీరు కార్చారు. ఆ సందర్భం అటువంటిది గాని లేకపోతే 'మన ప్రధాని గొప్ప నటుడు' అని కొంతమంది ప్రేక్షకులైనా అనుకునేవారే.

"ప్రధానమంత్రి జిందాబాద్" అని జేజేలు కొట్టారు.

ఈ జేజేలకు అలవాటు పడిన ప్రజానాయకుడు గనుక ప్రధాని వెంటనే తేరుకొని వుపన్యసించడం మొదలుపెట్టేడు. (వుపన్యాసాలకి అక్కడ తావులేదని ఆయనకు తెలుసు. అయినా వుపన్యసించడం ఆయన కొక వ్యసనం)

"మహాశయులారా! నా దేశ ప్రజలారా! హఠాత్తుగా జరిగిన పీధిమానిసి నిర్యాణం మన దేశానికి గొడ్డలిపెట్టు వంటిది. ఈ లోటు యింతలో తీరేది కాదు. నా రాజకీయ జీవితం అంతా యీ పీధిమానిసి అభ్యుదయం కోసం ధారపోసాను. ఈ నాడు నా ప్రభుత్వం నా మంత్రులు, నా వుద్యోగస్థులు యీ పీధిమానిసి పురోభివృద్ధికోసం అహోరాత్రులు పని చేస్తున్నారు వారి దైవం మనమీద చిన్నచూపు చూశాడు మన దేశానికి పట్టుగొమ్మ మన జాతికి జీవగర్ర, మన సంస్కృతికి ప్రతిబింబం, మన ఆశయాలకు జీవనజ్యోతి అయిన పీధిమానిసి మనకిక లేడు రాత్రింబవళ్ళు శ్రమించి మేము తయారుచేసిన యీ పంచవర్ష ప్రణాళికలు యింకెం కావాలి? ఈ అభివృద్ధి కార్యక్రమాలు యింకెవరి కోసం?"

ఉపన్యాసం చటుక్కున ఆగింది.

ప్రధానమంత్రి ప్రజలకేసి దీనంగా చూశాడు. వెంటనే "ప్రధాన మంత్రి జిందాబాద్" అని నినాదాలతో ఆకాశం పిక్కటిల్లింది.

"మహాప్రజలారా! యీ విపత్సమయంలో మనం నిరుత్సాహపడకూడదు. ధైర్యంగా సమస్యల్ని ఎదుర్కొని దేశాన్ని ముందుకు తీసుకుపోవాలి .... పీధిమానిసి ఆత్మకి శాంతి చేకూరాలని మీ అందరి తరఫున ప్రార్థిస్తున్నాను"

మళ్ళీ చప్పట్లు. జై జై నినాదాలు!

ప్రధానమంత్రివెళ్ళిపోయారు ఆయన వెంటవచ్చిన అనుయాయులు, సిబ్బందీ తరలివెళ్లారు.

పీధిమానిసి మరణవార్త రాజధానీ నగరం నలుమూలలా వ్యాపించింది. జనం తండోపతండాలుగా వచ్చి చూసి వెళుతున్నారు. జన సందోహాన్ని అదుపులో పెట్టలేక పోలీసు సిబ్బంది యమయాతన పడుతున్నారు. అవసరమైతే లాఠీఛార్జీ గాని, కాల్పులు గానీ జరుప వలసి వుంటుందని తీర్మానించుకున్నారు.

ఇంతలో ఒక 'అభ్యుదయకవి' పీధిమానిసికి శ్రద్ధాంజలి ఘటించడానికి వచ్చారు.

పత్రికా విలేఖరి ఆయన దగ్గరకు పరుగెత్తారు.

"ఓహో! విలేఖరిగారా! పీధిమానిసి నిర్యాణం గురించి నా అభిప్రాయం ఏమిటని కదూ మీరు అడగాలనుకొంటున్నారు?" అంటూ పలకరించారు.

"అవునండీ సరిగ్గా కనిపెట్టారు." అన్నారు విలేఖరి.

"అయితే చెపుతాను. వినండి .... యీ పీధిమానిసి నిర్యాణం మానవకోటికి యీ యుగంలో జరిగిన ఘోర విపత్తులో ఒకటి. ప్రపంచ చరిత్రలో యిటువంటి ఘటనతో పోల్చదగిన సంఘటనలు వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. (చిన్నదగ్గు) .... ...ఇక నేనెవరికోసం కవిత్వం


మా కాతాదారులకు, శ్రేయోభిలాషులకు

నూతన సంవత్సర మా శుభాకాంక్షలు

శ్రీ సూర్యా ఇండస్ట్రీసు

తెనాలి.

శ్రీ జయలక్ష్మి ఇండస్ట్రీస్

తెనాలి.



తాయమ్మ! నా కలం, నా కవనం, నా మేధస్సు అంతా యీ పీడితమానవ ప్రగతికోసం. అభ్యుదయం కోసం నేను పాటుపడతాను. నా అంత కావ్యాలన్నీ అతనికే అంకితమిచ్చాను .... అతని ఆకలి దారిద్ర్యం, నిస్పృహ, నిరాశ — యివే నా కవనానికి ఊపిరులు, నాకవితా కీర్తి కవచాలు. వారిలో దాగి- అతని మటం కొట్టుకుపోయినట్టు. తోసుకు పోయిన దౌర్బల్యం. శిథిలమైన శరీరం — యివే నా కవితాసామగ్రి. యిక అతను లేకపోతే 'ప్రతిభ'కోసం రాయడం యిక ఎవరికోసం నా కలంనుండి అమోఘ కావ్యాలు జనించాలి? ఎవరికోసం నా హృదయ రుధిరం చిందించాలి? ......
విలేఖరి మహాశయా! యిదిగో, పీడిత మానవుని నిర్యాణ సందర్భంలో నేను రాసిన గేయం. దీన్ని మీ పత్రికలో వేయించండి" అంటూ విలేఖరికి ఒక చిన్న కాగితం అందజేశాడు ఆ 'అభ్యుదయకవి'.

విలేఖరి ఆ గేయాన్ని చదువుకుంటూ పుంకాన్పేనువద్ద రాజకీయ నాయకుడు అయన్ని వెదుక్కుంటూ వచ్చాడు.

ఆ నాయకుడు శవం వున్న గుడిసె లోపలికి వెళ్ళలేదని విలేఖరికి అనుమానం కలిగింది.

"యేమండీ, పీడితమానవుని మృతదేహానికి మీరు శ్రద్ధాంజలి ఘటించివచ్చారా?"

"ఎందుకయ్యా, ఆ "ఫార్మాలిటీస్" అన్నీను. ఇంతమంది యిక్కడ గుమిగూడి అతను చనిపోయాడని చెప్తుంటే యిక నేనే లోపలికి వెళ్ళి చూడాలా?"

"ఆయన నిర్యాణంమీద మీ అభిప్రాయం?"

"ఈ సంఘటన నా రాజకీయజీవితంలో గొప్ప మార్పు తెస్తుందనుకొంటాను. యిక నేను యెవరికోసం ప్రజాసేవచెయ్యాలి? నా సంపూర్ణ యొక్క రాజకీయ జీవితం అంతా యీ పీడితమానవునికోసం ధారపోశాను. నేనులోగడ అనేక మంత్రివర్గాలు నిర్మించినా అనేకపార్టీలు రాజీనామా చేసినా ప్రభుత్వంతో హోరాహోరంగా పోట్లాడినా, అనేక కారణవశ్యంచేత పార్టీలు ఫిరాయించవలసినా అదంతా యీపీడితమానవుని అభ్యున్నతి కోసమేగదా? ఈ పీడితమానవ

మీ ఆశయాన్నిగురించి ప్రారంభించి చేసురా లేయాంటుంది వివరిస్తాను"

ఇంతలో కలుగురు అమయాయులు అరుపులతో చేరారు. ఎక్కడనుండి తెచ్చారో ఒకపూలదండతెచ్చి దళ తుక ఆయనమెడలో వేశారు. రాజకీయ నాయకుడు సంతుష్టిగా నమస్కరించారు.

ఆటువంటి విషాదసమయంలో కూడా ఆ పూలదండలా. యీ శేశలుఏమిటా అని విస్తుపోయారు విలేఖరి.

ఆ మరునాటి సాయంత్రంవరకూ స్త్రీ మూర్తిశవం దహన సంస్కారం జరగ లేదు.

ఆతని దహనసంస్కారం రాజలాంఛ నాలతో జరిపించడానికి ఆర్డరు పంపిస్తా నని ప్రధానమంత్రి అన్నారనీ ఆ ఆర్డరు అందేవరకూ రాకపోవడంవల్ల దహన సంస్కారం ఆగిపోయిందనీ అనుకు న్నారు ప్రజలు.

ఇంతకీ ఆ వీధిమూర్తిని చూసేందుకు వచ్చి పోయాడో అనివచ్చిన పెద్దలెవరూ విచా రించలేదని కొన్నిరోజులుగా తిండిలేక ఆకలితో ఆతను చనిపోయాడనే పుకారు పుట్టింది. ప్రభుత్వంవారు ఆ పుకారుని ఖండించేరు కాబట్టిఅదినిజమే అయివుంటా లని కొంతమంది చెవులు కొరుక్కు న్నారు.

ఇంతకీ ఆ స్త్రీమూర్తికి రాజలాంఛ నాలతో దహన సంస్కారమే జరిగిందో లేక వీధికుక్కలు పీక్కొని తిన్నాయో నిర్ధారణగా తెలియదు

## ఇదొక శతకం

గాల్లోదీపం పెట్టి దేవుడా అనకు
నిజం చెప్పనివాడిమాట ఎవ్వరూ
వినరు
నేనొప్పుకున్నాను నిజం బ్రదక
మనం చెప్పలేం ఎవ్వడెలా వుం
టుందో చెరక

—కింపంపెట్టి నవరా


Grams

Phones : { Office : 7699
{ Resi : 7158

*With the best compliments from*

# K. L. N. Prasad AGENCIES

***Park Road, : : VIJAYAWADA-1***

H. O. Machilipatnam

***DEALERS IN ;***

OIL ENGINES, PUMP SETS MOTORS
&
ELECTRICAL GOODS

***AUTHORISED DEALER :***

FIELD MARSHAL, AJCEET OIL ENGINES
BATLIBOI TEXMO,
GEECO & B.B.C. MOTORS D.P.F. PUMPS

